

# సూర్య

దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,11 అక్టోబర్ 2025

8 పేజీలు

# అక్రమ కట్టడంతో.. బరితెగింపు



పాత కట్టడాన్ని తొలగించి కొత్తగా నిర్మిస్తున్న షెడ్డు



బరితెగించి మరో షెడ్డు నిర్మాణం

## మామూళ్ళ మత్తులో 'కౌడా'

నోటీసులు అందుకొని విచ్చలవిడిగా నిర్మాణాలు - వలసపాకల పంచాయితీ సిబ్బందికి బెదిరింపులు
- ప్రభుత్వ ఖజానాకి లక్షల్లో నష్టం- ఇంపాక్ట్ ఫీజులు లక్షల్లో ఎగవేత
- అడ్డుకోవాల్సిన అధికారులే నిద్రావస్థలో నిర్లక్ష్యం
- డైనమిక్ కలెక్టర్ షాన్మోహన్ ప్రభుత్వ ఖజానాకి ఆదాయం రప్పించేలా చర్యలు చేపట్టాలని ప్రజల వినతి



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ, పంచాయితీ శాఖలలో పనిచేస్తున్న కొందరు అవినీతి అధికారులకు అడిగినంత ముడుపులు ముట్టజెప్తే చాలు... హిందూ మహాసముద్రంలో నిర్మాణాలు చేస్తామన్నా వెనుకా ముందూ చూడకుండానే ఎటువంటి అనుమతులూ, ప్రభుత్వానికి ఫీజులు కట్టకుండానే అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం అలవాటుగా మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి...

కాకినాడ రూరల్ మండలం వలసపాకల పంచాయితీ పరిధిలో అక్రమంగా బరితెగించి కార్ల షోరూం కోసం పాత షెడ్ కూల్చివేసి కొత్తగా అతి పెద్ద షెడ్ నిర్మాణాలు ఎటువంటి అనుమతులు లేకుండా కుడా అధికారుల కనుసన్నల్లో చకచకా జరిగిపోతున్నాయి. సుమారు 2000 గజాల్లో ఈ అక్రమ అతిపెద్ద షోరూమ్ ఏర్పాటుకు నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఈ నిర్మాణ అనుమతులకు ప్రభుత్వ ఖజానాకి చెల్లించాల్సిన లక్షల్లో ఫీజులు ఎగనామం చేసారు. కనీసం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ఖజానాకి జమచేయకుండా బరితెగించి నిర్మాణాలు చేపట్టారు.ఈ అక్రమ నిర్మాణం ఓ ప్రముఖ ఫ్రాన్స్ ఎక్స్‌పోర్ట్ సంస్థకు చెందినదిగా చెబుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని పంచాయితీ కార్యదర్శి తాఖీదులు జారీ చేశారు. అయినా లెక్కచేయకపోగా... సిబ్బందిని బెదిరింపులకు గురిచేసినట్లుగా తెలుస్తోంది. పెద్ద పెద్ద రాజకీయ నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తురాని సిబ్బంది అంటున్నారు. వలసపాకల పంచాయితీ పరిధిలో అతిపెద్ద కార్ల షోరూమ్ షెడ్ అక్రమ నిర్మాణంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

- మిగతా 2 లో..

## పుష్కరాల నాటికి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తాం...

-ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిత తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** పుష్కరాల నాటికి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం ధవలేశ్వరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిత తనిఖీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కాలేజీ నందు అనేక అవకతవకలు జరిగాయని లక్షలాదిరూపాయలను దారిమళ్లించారని, కాలేజీ ఆవరణలో కలిగిన కళ్యాణ మండపాన్ని ప్రైవేటు వ్యక్తులకు

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో పురోభివృద్ధి దిశగా విద్యావ్యవస్థ

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- రూ.17 లక్షలతో బాలికల వసతి గృహంలో మరమ్మతులకు శ్రీకారం



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమం, ముఖ్యంగా విద్యా రంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన రావులపాలెం ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై

- తరువాయి 2లో..



## నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట

: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

-సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్‌పై ఎగ్జిబిషన్ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు మేలు కలుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కమర్షియల్ టాక్స్ కేవీ లక్ష్మీ ప్రసన్న అసిస్టెంట్ కమిషనర్ నిర్వహించిన కార్యక్రమంలో విజయ ఎంటర్ప్రైజెస్, శరవణ మొబైల్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు.

- తరువాయి 2లో..

# కల్తీ మద్యం ఏరులై పారడంతో అమాయకుల ప్రాణాలతో చెలగాటం

**– వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగా గీత విశ్వనాథ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న కల్తీ మద్యంపై నిరసిస్తూ వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగా గీతవిశ్వనాథ్ ఆధ్వర్యంలో కాకినాడలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయం వద్ద మహిళలు నిరసన దర్నా నిర్వహించి, ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ వైసీపీ అధినేత వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందని ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతొందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి మద్యం సమయ పాలన లేకుండా విక్రయాలు చేస్తున్నారని విమర్శించారు. గత వైసీపీ జగన్ పాలనలో మద్యంపై అభూత కల్పన చేసి మద్యంపై అసత్య ప్రచారాలు చేయడం జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వ మద్యం పాలసీలో సమయపాలన లేకుండా మద్యం అందుబాటులో తీసుకురావడం జరిగిందని దుయ్యబట్టారు. ఇటీవల కల్తీ మద్యం బయటపడినా ఎక్కడ మీడియాలో వార్తలు రాకుండా జాగ్రత్త పడ్డారని ఆరోపించారు. సూపర్ సిక్స్ అని చెప్పి ప్రజలను సూపర్ మోసం చేశారని మండిపడ్డారు. మద్యం పాలసీ ప్రభుత్వం నడిపే విధంగా పాలసీ చేస్తే జగన్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేశారని, ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. తక్షణమే బెల్ట్ షాప్‌లు రద్దు చేయాలని, మద్యం షాపులు సమయం పాటించేలా చర్యలు తీసుకోవాలని, కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న సాగర్, మాజీ కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైసిపి పార్టీ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుని పరిణయానికి హాజరైన మంత్రి సుభాష్

కాకినాడ,మేజర్‌న్యూస్ : మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో జరిగిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడు సందీప్, శ్రీలేఖల పరిణయానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, తన సహచర మంత్రులుతో హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ గారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. మంత్రి సుభాష్ తో పాటు ఎంపీ సానా సతీష్ బాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం చంద్రమౌళి తదితరులు కూడా హాజరై నూతన వధూవరులను దీవించారు.




# కూటమి ప్రభుత్వంలో పురోభివృద్ధి దిశగా విద్యావ్యవస్థ

మొదటిపేజి తరువాయి

భోజనం నాణ్యత, గుడ్డు వడ్డింపు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గత ప్రభుత్వ కాలంలో భోజనంలో నాణ్యత లోపాలు ఉన్నాయని, ప్రస్తుతం సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందుతున్నదని, వారానికి ఆరురోజులుగుడ్డు ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని ఆయన అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలవుతుండటం పాఠశాలల్లో ఆరోగ్యకర వాతావరణానికి దోహదపడుతోందన్నారు. తరువాత ఆయన ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, సాంఘిక సంక్షేమ శాఖ నిధులతో రూ.17.3 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు మరియు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వసతి గృహంలోని గదులు, బాత్‌రూమ్‌లు తదితర సౌకర్యాలను పరిశీలించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, నందం సత్యనారాయణ, చిన్న కె.వి., పసుపులేటి రాధాకృష్ణ, సరిపెల్ల శ్రీనివాసరాజు, బొంతు రాంబాబు, సాధనాల శ్రీను, సిద్ధంశెట్టి సురేష్, అనే సుబ్బారావు, సాధనాల బాబి, జక్కంపూడి నాగేశ్వరరావు తదితర కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి యువతకు ఫర్నిచర్ ఫిట్టింగ్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా యువతను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖ ఫర్నిచర్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ మరియు మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ సంయుక్త ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రాంతీయ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యేక ఫర్నిచర్ ఫిట్టింగ్స్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు ఫర్నిచర్ రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. మూడు నెలల పాటు ఈ శిక్షణను దీఎచీ ఇ ఖీఖీూజ స్కిల్ అకాడమీ, లాలాచెరువు, రాజమండ్రిలో సమగ్రంగా అందించనున్నారు. ఈ శిక్షణలో ఆసక్తి ఉన్న వారు క్రింది గూగుల్ ఫారమ్ ద్వారా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో దక్షిణ ప్రాంత స్కిల్ చాప్టర్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ట్రైనర్ విలాసిని, ట్రైనర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరే ప్రయోజనాలనుఏ వస్తువుపై ఎంత రేటు జీఎస్టీ తగ్గిందో అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాలు వస్తువుల, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయమని నెహ్రూ పేర్కొన్నారు. జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. జీఎస్టీ 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ వ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, జగ్గంపేట సెక్రెటరీ శివ, జీఎస్టీ ఆఫీసర్ రాజా, ఏఈఓ టీవీ శివరామరావు, ఏపీవో రమణ కుమార్, విజయ ఎంటర్ప్రైజెస్ శ్రీను, బత్తిన మోహన్ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడంతో... బరితెగింపు



అక్రమ కట్టడాలు నిలుపుదల చేయమని పంచాయితీ కార్యదర్శి ఇచ్చిన నోటీసు కాపీ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామ పంచాయితీ పరిధిలో ఓ ఫ్రాన్స్ ఎక్స్‌పోర్టు సంస్థ యాజమాన్యం అరాచకం రాజ్యమేలుతోంది. దానికి కొందరు అవినీతి అధికారులు తోడవ్వడంతో భారీగా ప్రభుత్వాదాయానికి నష్టం ఏర్పడింది. సుమారుగా 2000 గజాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న పాత షెడ్‌ను కూల్చివేసి... కాకినాడ డెవలప్మెంట్ అథారిటీ నుంచి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి ఫీజులు చెల్లించకుండా ... రెచ్చిపోయి ఇష్టం వచ్చినట్లు నిబంధనలకు వ్యతిరేకంగా బరితెగించి అతిపెద్ద కార్ల షోరూమ్ కోసం నిర్మాణాలు చేపట్టారు. 60 అడుగుల రహదారికి పైగా ఉన్నచోట కమర్షియల్ నిర్మాణాలు చేపడితే అటువంటి నిర్మాణాలకు ఇంపాక్టు ఫీజులు ప్రభుత్వానికి విస్తీర్ణాన్ని బట్టి చెల్లించాలి. ఒక్క రూపాయి కూడా ఇంపాక్టు ఫీజులు చెల్లించలేదు. పంచాయితీ కార్యదర్శి మూర్తి ఈ అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని నోటీసులు ఇస్తే పట్టించుకున్న దాఖలాలు లేవు. కొందరు అవినీతి అధికారులు కౌడాను అడ్డుపెట్టుకొని డబ్బులు దోచేస్తున్నారని సమాచారం. ప్రభుత్వ ఖజానాకి లక్షల్లో నష్టం కలిగిస్తున్నవారిపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వ ఖజానాకి రావల్సిన డబ్బులు రప్పించాలని, అక్రమ కట్టడాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్మోహన్‌ని ప్రజలు వేడుకొంటున్నారు.

# పుష్కరాల నాటికి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తాం...

మొదటిపేజి తరువాయి

ఇచ్చారని వీటన్నిటిపై విచారణ జరుగుతుందని, త్వరలో దోషులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలేజీ నందు విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలపై సిబ్బందితో చర్చించారు. అనంతరం లక్ష్మీ జనార్ధన స్వామి కొండపై ఉన్న వాటర్ ట్యాంకులను పరిశీలించారు. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని రద్దు చేయడం వలన, గ్రామంలో మంచినీటి సరఫరా విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, నూతన వాటర్ గ్రిడ్లు ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేశామని, పేపర్ మిల్ మరియు కొన్ని సంస్థల సహకారంతో త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, తలారి మూర్తి, పుక్కళ్ళ రాజు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఆళ్ల ఆనందరావు, వర్రె రాజేష్, గుర్రాల వెంకట్రావు, ఒంటెద్దు స్వామి, ఎస్.శివాజీ, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మూడో దశ భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలి





– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి

**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి రెవెన్యూ, సర్వే సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తాసిల్దార్లు మండల సర్వేయర్లుతో సమావేశం నిర్వహించి రీసర్వే ప్రక్రియ జాయింట్ ఎల్పిఎం ల పరిష్కార పురోగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడో దశ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడో దశ రీ సర్వే కార్యకలాపాలు ఈనెల 3న ప్రారంభమయ్యాయని, రైతులు సద్వినియోగం చేసుకొని భావితరాలకు వివాద రహిత భూములను అందించాలని సూచించారు. రైతులు షెడ్యూల్ ప్రకారం రీసర్వేకు హాజరై తమ సొంత పొలం హద్దులు చూపి సర్వే చేయించుకొనేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రీ సర్వే ప్రక్రియను దశల వారీగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. భూ పరిపాలన ప్రక్రియలో సంబంధిత భూములు సంయుక్తంగా ఉన్న సందర్భంలో వాటిని సబ్ డివిజన్ లేదా వ్యక్తిగత హక్కుల ప్రక్రియ భూ యజమానుల దరఖాస్తు అభీష్టానికి అనుగుణంగా విభజించి పెండింగ్‌కు ఆస్కారం లేకుండా చర్యలు గైకొనాలన్నారు. కుటుంబం లేదా భూమి పట్ల హక్కులు కలిగి ఉన్న పలువురు భూమి యజమానులు లేదా వారసుల స్థలాన్ని విభజిస్తూ వ్యక్తిగత హక్కులు సంక్రమింపచేయాలన్నారు. దీని ద్వారా ప్రతి యజమాని తనకి సంబంధించిన భాగం పత్రాలతో పాటుగా స్పష్టంగా తెలిసే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు దేవరకొండ అఖిల, పి.శ్రీకర్, తాసిల్దారులు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# బాలికలు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగిఉండాలి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని గరల్స్ హైస్కూల్ నందు శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.జె.రవీంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి.ఉష, ఎస్సై వి.మౌనికలు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుందని, బాలికగా నాతోనే మార్పు రండి ముందుకు అనే అంశంపై అవగాహన కల్పించడం జరుగుతుందని, వారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస బలవంతపు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించినా, లైంగిక వేధింపులకు గురి చేసినా, బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 లేదా, పోలీస్ 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహం అంటే అమ్మాయికి 18 సం.లు నిండకుండా పెళ్లి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే ఫోక్సో చట్ట ప్రకారం అబ్బాయి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, మంగ, క్రాప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి.లక్ష్మీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణం హామీ మరచిన అధికారులు

– మరో ఉద్యమం తేదీ త్వరలో ప్రకటన–సీపీఎం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : అధ్వాన భరితంగా ఉన్న గొంటువానిపాలెం రహదారి నిర్మాణం చేపడతామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో అధికారులు హామీ నెరవేర్చక పోవడంతో చలో గొంటువానిపాలెం కార్యక్రమం తేదీ త్వరలో ప్రకటించడం జరుగు తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు గురువారం తెలిపారు. మండలంలోని కేశవరం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ సభ్యులు కుంజం జగన్నాథం అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కొండ్ల సూరిబాబు మాట్లాడుతూ. సెప్టెంబర్ 12న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు. పిలుపుమేరకు ఆదివాసి జేఏసీ,ఆదివాసీ గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు,ప్రజా ప్రతినిధులు,వాహన యూనియన్ నేతలు, రైతులు,పలువురు వర్తక వ్యాపారులు,ఉద్యోగులు, ప్రయాణికులు పలు రాజకీయ పార్టీ నేతలు వందలాది మంది స్వచ్ఛందంగా ఛలో గొంటువానిపాలెం కార్యక్రమంలో పాల్గొన్నారని. 12గంటలు బాటు రహదారిపై పట్టువదలకుండా ఆందోళన కొనసాగించిన నేపథ్యంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో.పోలీస్ ఉన్నతాధికారులు గత నెల 28న కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభిస్తామని తెలిపారని. ఆందోళనకారులు అక్టోబర్ 9 వరకు సమయం ఇచ్చి ఆ సమయంలో రహదారి పనులు చేపట్టకపోతే అక్టోబర్ 10న మరో ఉద్యమం చేపడతామని అధికారులకు తెలియజేసిన నేపథ్యంలో 9వ తేదీలోగా రహదారి నిర్మాణం చేపట్టే లాగా చర్యలు చేపడతామని ఉన్నత అధికారులు హామీ ఇచ్చారని.నేటికీ ఆ హామీను అమలు చేయకపో వడంతో మరోసారి ఉద్యమం చేపట్టాలని సిపిఎం



మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. వేలాదిమంది ప్రజలు ఈ నెల 10న మరో ఛలో గొంటువానిపాలెం ధర్నా చేపట్టవలసిన నేపథ్యంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తదుపరి తేదీ త్వరలో ప్రకటించడం జరుగుతుందని సూరిబాబు తెలిపారు. మరో సారి చలో గొంటు వానిపాలెం కార్యక్రమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అలాగే సీపీఎం నాయకులు ప్రజా సమస్యలు గుర్తించి వాటిపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని,ఏజెన్సీలో నివసిస్తున్న పేదప్రదలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ,కె దొరబాబు,కె గంగరాజు, రాంబాబు,టి శ్రీను, సింగిరెడ్డి అచ్చారావ్, రామరాజు,ఎం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండ మొదలు నిర్వాసితులకు భూమికి భూమి

– సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన దేవీపట్నం మండలం కొండ మొదలు గిరిజనులకు భూమికి భూమి (ల్యాండ్ టు ల్యాండ్) ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. గంగవరం మండలంలో కొండమొదలు నిర్వాసిత గిరిజనులకు సంబంధించి నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కొండ మొదలు ముంపు బాధితులతో సబ్ కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన కొండమొదలు గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయుటకు సుమారు 160 ఎకరాలు భూమిని ముందుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.

గుర్తించిన భూమిని బాధితులకు వ్యవసాయానికి అనువుగా ఉండే విధంగా జంగిల్ క్లియరన్స్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, పిఏఓ ఎల్.రాంబాబు, ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, కొండ మొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ, నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కిషోర్ వికాసంలో భాగంగా శిక్షణ బాలికలకు వ్యాసరచన పోటీలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం, మండలం పరిధిలో కిషోర్ వికాసం, జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ స్కూల్స్ నందు ప్రాజెక్ట్ అధికారిని టి డి ఆర్ పద్మావతి ఆధ్వర్యంలో ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కిషోర్ బాలికలకు రెండు రోజులు పాటు నిర్వహించిన ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారిని సచివాలయానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, యన్ కన్నబాబు, జి నాగరాజు, టి వెంకటేశ్వరరావు, ఏ శామ్యూల్, సెక్టార్ సూపర్వైజర్ సూర్య కుమారి,ఐసిడిఎస్ టీచర్ యస్ ఎల్ వి నాగమణి, పి అనంత,ఎస్ అమ్మాజీ,పి చంద్రావతి, కె బుజ్జమ్మ, కె జ్యోతి, స్కూల్ టీచర్స్, మహిళా సంరక్షణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఫైర్ క్రాకర్స్ తయారీ యూనిట్లు తనిఖీ





– ప్రభుత్వ అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ చట్ట విరుద్ధం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రత, చట్టసమ్మతమైన విధానాలు పాటించబడుతున్నాయో లేదో నిర్ధారించేందుకు, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.బిందు మాధవ్ మరియు కాకినాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మనీష్ ఆదేశాల మేరకు, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.ఎస్.చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వీరబాబు బృందంతో కలిసి, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానపల్లి మరియు కొవ్వూరు గ్రామాలలో ఉన్న ఫైర్ క్రాకర్స్ తయారీ యూనిట్లు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల సమయంలో, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యూనిట్ల వద్ద అందుబాటులో ఉన్న ఫైర్ సేఫ్టీ కిట్‌లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు ఇతర భద్రతా పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే, అవి పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో కూడా తనిఖీ చేశారు. అదనంగా, ఫైర్ క్రాకర్స్ తయారీదారులు మరియు యజమానులకు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాలు మరియు అనుసరించవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందజేశారు. లైసెన్స్ తప్పనిసరి అని, అనుమతి లేకుండా తయారీ, నిల్వ లేదా విక్రయం చేయరాదని, అనుభవజ్ఞులు మాత్రమే తయారీలో పాల్గొనాలని, అనుభవం లేని వారు తయారీలో పాల్గొనరాదని, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగం తెలిసి ఉండాలని, యూనిట్లలో పనిచేసేవారికి ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగంపై అవగాహన ఉండాలన్నారు. స్పార్క్ సోర్సులు దూరంగా ఉంచాలని, సిగరెట్లు, లైటర్లు, అగ్గిపెట్టెలు, గ్రైండర్లు వాడకూడదన్నారు. మోటార్ పరికరాలు సక్రమంగా ఉంచాలని, రోజూ తనిఖీ చేసి సురక్షితంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించాలన్నారు. తయారైన క్రాకర్స్‌ను స్టోరేజ్ రూమ్‌లో మాత్రమే ఉంచాలని, తరలించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందుగుండు సామాగ్రి పరిమితి పాటించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే నిల్వ చేసి వినియోగించాలన్నారు. కాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలను నివారించేందుకు స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలు మరియు మహిళలను పనిలో పెట్టుకోవద్దని, మందుగుండు సామగ్రి తయారీలో వారు పాల్గొనకూడదన్నారు. విద్యుత్ సదుపాయాలను తరచూ తనిఖీ చేయాలని, తెగిన వైర్లు, గ్రౌండింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలి, బర్న్ జెల్, బ్యాండేజీలు, యాంటీసెప్టిక్ వంటి ప్రాథమిక వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎమర్జెన్సీ మార్గం ఖాళీగా ఉంచాలని, ఫైర్ బ్రిగేడ్ లేదా ఆంబులెన్స్ రాకపోకలకు మార్గం అడ్డంకులు లేకుండా చూసుకోవాలన్నారు. పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, గ్లోవ్స్, గాగుల్స్, మాస్కులు మొదలైనవి ధరించాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం పిఎస్ ఎస్సై వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ లేదా విక్రయం చేయడం చట్ట విరుద్ధం, ఈ విధమైన అక్రమ చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని, కావున, ప్రజలు మరియు వ్యాపారులు చట్టపరమైన నిబంధనలు పాటించాలని, అనుమతి లేని ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ, విక్రయం వంటి కార్యకలాపాలకు పాల్పడరాదని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అక్రమ చర్యలు గమనించిన పక్షంలో వెంటనే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించవలసిందిగా కోరారు.

# స్టేట్ బ్యాంక్ చైర్మన్ భక్తుల సౌకర్యార్థం 32 సీట్ల బస్సు కానుక



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంకవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ఈరోజు కుటుంబ సమేతంగా సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి వ్రతమాచ రించి శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేదపండి వేద ఆశీర్వచనం అందించడం దేవస్థానం చైర్మన్ ఐ.వి. రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి ప్రసాదం చిత్రపటం అందజేశారు, అనంతరం భక్తుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 32 సీట్లు గల బస్సును వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, కార్యనిర్వహణాధికారి వీర్లసుబ్బారావు, ఏఈఓ ధ్వామోర కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి, పాటుగా రాజేష్ కుమార్ పటేల్ చీఫ్ జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ అమరావతి సర్కిల్, హేమంత్ కుమార్ జనరల్ ఎక్స్ కుమార్, సర్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పోలీసులు నిఘా





**– ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ చెప్పారు. ఆయన శుక్రవారం సాయంత్రం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎస్పీ రాహుల్ మీనా డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సీఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాముతో కలిసి బందోబస్తుపై సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా పోలీసులు పరంగా తగు చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు. అన్నదానం క్యూలైన్లు మాడవీధులు తదితరచోట్ల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బాగున్నాయన్నారు. ఆలయం మరింత అభివృద్ధి చెందిందని మాడవీధులు విశాలవంతమై య్యాయని, ఆలయ దక్షిణ, ఉత్తర ద్వారాల వెడల్పుతో భక్తులకు సులభతరంగా దర్శనం అవుతుందని అన్నారు. శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని వారికి ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## హైస్కూల్ విద్యార్థులకు సిపిఆర్‌లో శిక్షణ

– డాక్టర్ గోపీనాథ్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూల్లో విద్యనభ్యసిస్తున్న 9, 10 తరగతిలో విద్యార్థిని విద్యారులకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం క్లబ్బు అసెంబ్లీ సమావేశం డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ సీనియర్ సభ్యులు నక్కంటి శ్రీనివాస్ మరియు దంగేటి ప్రసాద్ ఇటీవల టౌన్‌హాల్ కమిటీ అధ్యక్ష కోశాధికారి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అసిస్టెంట్ గవర్నర్ ఆపసాని కృష్ణకుమారి, పూర్వాధ్యక్షులు ఉదయభాను, నరహరిశెట్టి రవికృష్ణ, చిరంజీవి రెడ్డి తదితరుల సభ్యుల బృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఈనెల 26న విజయనగరంలో రోటరీ ఫౌండేషన్ సెమినార్ జరుగుతుందని, క్లబ్ నుండి అధిక సంఖ్యలో సభ్యులు అనుకుంటారని అన్నారు. ఇప్పటివరకు సుమారు 2 వేలు డాలర్ల మొత్తం రోటరీ ఫౌండేషన్కు సమీకరించామని, త్వరలో మరింతగా సభ్యుల నుండి విరాళాల రూపంలో అందించాల్సిందిగా కోరారు. రోటరాక్ట్ ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తితోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# పేరవరంలో హుండీ చోరీ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేరవరం గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ చోరీ జరిగింది. గురువారం రాత్రి సమయంలో ఎవరు గుర్తు తెలియని దుండగులు గుడి యొక్క తాళాలు బద్దలగొట్టి స్వామివారి కిరీటము ఆభాయ స్తాలు, శంకు చక్రాలు, శఠగోపం చోరి చేశారు. వాటి విలువ రూ.90 వేలు విలువ ఉంటుంది. ఆలయ ధర్మకర్త అయిన వెంపాటి విష్ణుమూర్తి ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై ఎస్.రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్టున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలలో 'ఆదిత్య' విద్యార్థులు ప్రతిభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ గణాంక నమూనా సర్వే 75వ వార్షికోత్సవ సందర్భంగా, గాంధీనగర్ జాతీయ గణాంకాల కార్యలయంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. స్థిరమైన అభివృద్ధిని సాదించడంలో గణాంకల ప్రాముఖ్యత అనే అంశంపై ఈ పోటీలలో కాకినాడ ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎఐఆర్ బిఎస్సీ ద్వితీయ సంవత్సరం ఎమ్.ఎమ్. సంధ్య, రెండవ బహుమతిని సాధించి సీనియర్ స్టాటికల్ ఆఫీసర్స్ కాకినాడ బి.శ్రీనువాసరావు, దేవికుమారి, వై.జ్యోయశ్రీ చేతుల మిదుగా సిల్వర్ మెడల్ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ విజేతలుగా నిలిచిన విద్యార్ధినులను అభినందిస్తూ విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రగతి పథంలో నడవడానికి ఇటు వంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయి అని అన్నారు. ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ డా॥ యన్ సుగుణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. చదువులోనే కాకుండా పోటీలలో కూడా ఆదిత్య విద్యార్థులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, స్టాటిస్టికల్ శాఖధిపతి పి.రాజరాజేశ్వరి, అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులను అభినందించారు.

# జీఎస్టీ సంస్కరణల వల్ల తగ్గిన ధరలు - ప్రతి కుటుంబానికి ఆర్థిక లబ్ధి

- సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ఎలక్ట్రానిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం
- జేసీ వై.మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి ఎలక్ట్రానిక్ ఎగ్జిబిషన్–2025ను జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ (సేల్స్ ట్యాక్స్) ఎం. సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎస్టీ నోడల్ అధికారి / జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణల వల్ల వినియోగ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని, ప్రజలకు ఈ లాభాలు ప్రత్యక్షంగా చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. "సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్" ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు రూ. 5 వేల నుండి రూ. 15 వేల వరకు లబ్ది చేకూరుతోందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు ఆర్థిక లాభం కలుగుతోందని చెప్పారు. జీఎస్టీ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రత్యక్ష సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా జీఎస్టీ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.జీఎస్టీ తగ్గింపునకు ముందు ప్రస్తుత ధర సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ప్రయో జనం ఉంటుందన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎం. సుధాకర్ రావు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" ఫలాలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం అని తెలిపారు. ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ధర్మం చర కమ్యూనిటీ హాల్లో అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ టీవీ. నాగేశ్వర రావు, జీఎస్టీ ఆఫీసర్ హుస్సేన్ షరీఫ్, డిప్యూటీ ఏసీ కే.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి

- కవితల పోటీలో ప్రథమ స్థానం సాధించిన ప్రవల్లిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి కే ప్రవల్లిక కాకినాడ సెట్రాజ్ వారు నిర్వహించిన యువజనోత్సవాలలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి ఎల్ నాయుడు తెలియజేశారు. యువతలో ఉండే సాంస్కృతిక కళలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు స్థానిక పి ఆర్ కళాశాలలో వివిధ విభాగాలలో పోటీలు జరిగాయి. కవితల పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బీసీఏ డేటా సైన్స్ ప్రథమ సంవత్సరం విద్యార్థి కె ప్రవల్లిక ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్రస్థాయి పోటీలలో కూడా కె ప్రవల్లిక విజయం సాధించాలని అన్నారు. ప్రవల్లికను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కల్చరల్ కోఆర్డినేటర్స్ టి.తేజేశ్వరరావు, సుభాషిని అభినందించారు.

# ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిన నాయకుడు చంద్రబాబు

- ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదిహేను ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానం సందర్భంగా వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం, సుశాసనం అనే త్రిసూత్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిన నాయకుడు చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో దీర్ఘకాలం పదవిలో ఉన్న మూడవ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని ఆయన గుర్తుచేశారు.రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు మరో దశాబ్దం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు గని శెట్టి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి కదలి బీమా, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంఠంశెట్టి శ్రీనివాస్, గుబ్బల మూర్తి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి నగర్‌లో ఉంటున్న నిరుపేద(ఎస్టీ ఎరుకుల) కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు పంపిణీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రామవరం గ్రామం రంగవల్లి నగర్‌లో శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు– కూలి సంఘం ఆధ్వర్యంలో ఎస్టి ఎరుకల నిరుపేద కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రైతు– కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు చేతుల మీదుగా 25 కేజీలు చొప్పున బియ్యం బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ పార్టీ సాధించిన భూముల్లో ఈ ఎరుకల కుటుంబాలకు చెందిన ప్రజలు చిన్నచిన్న పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రధానంగా ఎస్టి కుటుంబాల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని వేల కోట్లు రూపాయలు ప్రతి సంవత్సరం కేటాయిస్తుందని చెప్పుకుంటున్నారు తప్ప ఆ నిధులు,ఆ ఫలాలు ఇలాంటి నిరుపేదలకు అందడం లేదని ఆయన విమర్శించారు. ఈ రంగవల్లి నగర్ కాలనీలో దశాబ్దాల కాలం నుండి నిరుపేదలైన ఎస్సీ ఎస్టి బిసి ఓసి మైనార్టీ 300 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని వాళ్లకు రోడ్లు,మంచినీరు, స్కూలు,అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.

రోడ్లు ,కరెంటు, మంచినీరు, కాలువ మొదలగు మౌలిక సౌకర్యాలు వారి సొంత సొమ్ము కొంత ,పార్టీ సొమ్ముతో ఏర్పాటు చేసుకున్నారు తప్ప ప్రభుత్వాలు స్పందించిన పాపన్న పోలేదని ఆయన అన్నారు .తక్షణమే ఐటిడిఏ స్పందించి ఇక్కడున్నా ఎస్టీ కులాల వారిని గుర్తించి వాళ్ళ అభివృద్ధికి ,వాళ్ళ పిల్లల అభివృద్ధికి తోడ్పడతారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్, పిఓడబ్ల్యు స్త్రీ విముక్తి నాయకులు దేవి, రంగవల్లి నగర్ గ్రామ నాయకులు డాన్ శ్రీను, సోమరాజు, సత్తిబాబు, నాగు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం





- జిఎస్టి తగ్గింపు ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ రాజు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** జిఎస్టి తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని, కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో స్వాంతన కలుగుతోందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో మున్సిపల్ అధికారులు, కమర్షియల్ టాక్స్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన జీఎస్టీ తగ్గింపు ఎగ్జిబిషన్ కం సేల్‌ను ఆయన శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జీఎస్టీ ధరలను తగ్గించడం ద్వారా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పేరుతో ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 విధానం తర్వాత వస్తువులు లభిస్తున్న ధరలతో పోల్చి ప్రజలకు వివరించటంతో పాటు, కరపత్రాలను అందజేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నావన్నారు. కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని, జీఎస్టీ సంస్కరణలు చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. జిఎస్టి తగ్గింపుతో ఎలక్ట్రానిక్ వస్తువులు, వ్యాపారులకు అమ్మకాలు పెరిగాయని, ప్రతి సామాన్య కుటుంబానికి రూ.15 వేల రూపాయలు ఆదా జరుగుతుందని, రోజువారి ఉపయోగించే ప్రతి వస్తువుపై జిఎస్టి తగ్గించడం జరిగిందని, ప్రజలందరూ ఈ జీఎస్టీ 2.0 ద్వారా అందుతున్న లాభాలను వినియోగించుకోవాలని, అలాగే ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి.సత్యనారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి లు మాట్లాడుతూ తగ్గించిన జిఎస్టి వల్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు వెంకటేష్, డిఇ శ్రీకాంత్, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జాతీయ తపాలా వారోత్సవాలు

– పోస్టల్ శాఖ అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

– డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్




**అమలాపురం, మేజర్ న్యూస్ :** జాతీయ తపాలా వారోత్సవాలలో భాగంగా "ఫర్ పీపుల్ లోకల్ సర్వీస్ గ్లోబల్ రీచ్" అనే నినాదంతో 06.నుండి ది10వరకు పోస్టల్ డివిజన్ వ్యాప్తంగా తపాలా వారోత్సవాలు జరిగినవి. ఈ వారోత్సవాలు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా టెక్నాలజీ దినోత్సవం సందర్భంగా పోస్టల్ శాఖ ఉద్యోగులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగినది. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ డే సందర్భంగా డిసిడిపి కార్యక్రమంలను అమలాపురం డివిజన్ పరిధిలో అమలాపురం, రాజోలు, కొత్తపేట మరియు రావులపాలెంలో నిర్వహించి సుమారు 2000 కొత్త తపాలా ఖాతాలను తెరిచినట్లు ఎస్పీ నవీన్ కుమార్ వెల్లడించారు. ఫిలాటెలీ మరియు సిటిజెన్ సెంట్రిక్ సర్వీస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు లెటర్ రైటింగ్ కాంపిటీషన్ లెటర్ టు మై రోల్ మోడ్ అనే థీమ్‌తో నిర్వహించడం జరిగినది. డివిజన్‌లో అందరికీ ఉపయోగపడేలా ఆధార్ మొబైల్ క్యాంపులను రోజుకు 3 చోట్ల 10కి పైగా నిర్వహించి 300 పైగా ఉచిత ఆధార్ అప్‌డేట్స్ చేయడం జరిగినట్లు నవీన్ కుమార్ తెలిపారు. ఈ నెల 9న ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా అమలాపురం డివిజన్ పరిధిలో పోస్టల్ పథకాలపై ర్యాలీలు నిర్వహించబడినవి. 10న కస్టమర్ దినోత్సవం సందర్భంగా తపాలా సేవింగ్స్ బ్యాంకు మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు అందించే సేవల గురించి ఖాతాదారులకు అవగాహన సదస్సులు అమలాపురం డివిజన్ పరిధిలో నిర్వహించబడినట్లు పోస్టల్ ఎస్పీ ఆర్.నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అందించే అన్ని రకాల సేవలను వినియోగదారులు తప్పక తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని అందరికి ఎస్పీ విజ్ఞప్తి చేశారు. తపాలా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్ కుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీధరం మరియు తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. పోస్టల్ వారోత్సవాలను ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ఉద్యోగులకు వినియోగదారులకు ఎస్పీ నవీన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థినీ విద్యార్థులలో ప్రతిభ ప్రదర్శించుకునేందుకు రిలయన్స్ క్విజ్ పోటీల చక్కని వేదిక

– రిలయన్స్ సి.ఎస్. సుబ్రహ్మణ్యం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించుకునేందుకు రిలయన్స్ ధీరుబాయ్ అంబానీ క్విజ్ పోటీల ద్వారా ఒక చక్కని వేదికను కల్పిస్తున్నట్లు రిలయన్స్ సిఎస్ఆర్ హెడ్ పి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం కోనసీమ, కాకినాడ జిల్లాల్లో క్విజ్జులు నిర్వహిస్తారన్నా రు.డిసెంబర్ మూడో తేదీ బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు ధీరుభాయ్ అంబానీ క్విజ్–2025 పోటీలు నిర్వహించేందుకు సన్నాహ ఏర్పాట్లు చేస్తున్న ట్లు తెలిపారు. ఈ పోటీలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతిలో విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి క్విజ్‌లు విడివిడిగా నిర్వహిస్తారని, ఆకర్షణీయమైన ఆధునిక లాప్‌టాప్‌లు వంటి బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఇద్దరు విద్యార్థులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తారని, ప్రతి పాఠశాల నుండి రెండు టీములు ఎంపిక చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కేంద్రానికి రాను పోను ప్రయాణ చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. క్విజ్ పోటీల పట్ల ఆసక్తి ఉండి పాల్గొనదలచినవారు నవంబర్ 30 లోగా కార్యాలయ పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేర్ల నమోదు కొరకు 0884 3577222, 63022 23156 లలో సంప్రదించాలన్నారు. జనరల్ నాలెడ్జ్ ప్రపంచ, భారతదేశ చరిత్ర, కరెంట్ అఫైర్స్, క్లాస్ రూమ్ కరికులం (తరగతి పరిజ్ఞానం) అంశాలపై క్విజ్ ప్రశ్నావళి ఉంటుందన్నారు. ధీరుభాయి అంబానీ జన్మదినం పురస్కరించుకుని ఈ వేడుకలు సుమారుగా గత 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జెఎన్‌టీయుకెలో ఘనంగా హాకథాన్ -2025






కాకినాడ, మేజర్ న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ అక్టోబర్ 9 మరియు 10 తేదీలలో ఘనంగా హాకథాన్ 2025ను నిర్వహించింది. ‌ఇూజుఇూ ఔజు–ఎఖదీ మరియు డిఐసి–జెఎన్‌టీయుకె సహకారంతో, ఎఐఎం, నీతి ఆయోగ్ మరియు వీవక్ స్టార్టప్ హబ్ మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రంగాల్లో సృజనాత్మక ఆలోచనలు ప్రతిపాదించారు.

వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, విద్యార్థులను ఆత్మనిర్భర్ భారత్, ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త వంటి కార్యక్రమాల కర్తవ్యంను వెల్లడించారు. ఆయన విద్యార్థుల ఆవిష్కరణలు దేశ జిడిపి పెరుగుదలకు, భారత ఉత్పత్తి రంగ అభివృద్ధికి సహకరిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో జెఎన్‌టీయుకే, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ప్రతిభావంతమైన ఆవిష్కరణలకు నిధులు అందించడాన్ని సులభతరం చేస్తుందని ప్రకటించారు. డాక్టర్ ఎ.గోపాలకృష్ణ (డిఐసి డైరెక్టర్) విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో డిఐసి–జెఎన్‌టీయుకె యొక్క పాత్రను వివరించారు. డాక్టర్ ఎన్.మోహన్ రావు (యుసిఈకె ప్రిన్సిపాల్) విద్యార్థులను వాస్తవ సమస్యల పరిష్కారానికి ప్రేరేపించారు. డాక్టర్ బి.లీలాకుమారి (ఈసీఈ విభాగంహెడ్) కార్యక్రమ నిర్వహణలో లాజిస్టిక్ సహాయం అందించారు.

ఎలీప్(ఇూజుఇూ) ప్రతినిధులు విద్యార్థులకు ఆలోచనలను స్టార్టప్‌లుగా మార్చే మార్గాలను, అందుబాటులో ఉన్న ప్రభుత్వ అవకాశాలను వివరించారు. 20 ప్రతిపాదనలలో టాప్ 3 ఆలోచనలు – క్రానికల్ ఎయిర్ : ఆధునిక ఫ్లైట్ కంట్రోలర్, హల్‌బోట్ : ఆటోనమస్ షిప్ హల్ బార్నాకిల్ తొలగింపు, సిజిల్ : ఎఐ ఆధారిత పిడిఎఫ్ ఎడిటర్.టాప్ జట్లు వీవక్ ౦×ణజు 2.0 స్కీమ్లో మరింత సమీక్షకు ఎంపికవుతాయి, తద్వారా ఇన్క్యూబేషన్ మరియు డెవలప్‌మెంట్ ఫండింగ్ అవకాశాలు లభిస్తాయి.హాకథాన్ 2025 విద్యార్థులు, అధ్యాపకులు మధ్య సాంకేతిక పరిజ్ఞానం, వినూత్నత, పారిశ్రామికత మరియు సామాజిక సేవకు కొత్త దిశను చూపిన ఘటనగా నిలిచింది. జెఎన్‌టీయుకె భవిష్యత్తులో మరిన్ని ఇన్నోవేషన్లకు వేదికగా నిలవనుందని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అనారోగ్య బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, వారిని ఆదుకునేందుకు ఆసరా కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే శిరీష దేవి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా నియోజకవర్గం వ్యాప్తంగా అనారోగ్యం పాలై, ఆర్థికంగా నష్ట పోయిన బాధితులకు ఆర్థికంగా కూటమి ప్రభుత్వం సాయం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె నెల్లిపాక మండలానికి చెందిన కర్రి శంకర్‌కి రూ.78,409లు, దుద్దుకూరి ఉమాశంకర్‌కి రూ:1,59,752లు చెక్కులు అందజేశారు. అలాగే దేవీపట్నం మండలంకి చెందిన ఐడిగుంట్ల తమ్మిరెడ్డికి రూ.12,805లు, అలాగే కూనవరం మండలానికి చెందిన సార్లంక కృష్ణవేణికి రూ.51,310లు అందజేశారు. మొత్తం రూ.6,02,276లు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్, దేవీపట్నం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు, పార్టీ నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్, కీర్తి గంగరాజు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు కొమరం నాగన్న దొర, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్, మాగాపు బాబూరావు, నెల్లిపాక యూనిట్ ఇంచార్జి వై.వెంకటేశ్వరరావు, బొల్లా పుల్లయ్య, కుంజం తాతాజీ దొర తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డులోని పోషక విలువలు వెలకట్టలేము

- డా.వి.శ్రీవిద్య



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కూరగాయలు, పండ్లలో లేని విటమిన్ బి12, విటమిన్ డి, ఫోలిక్ యాసిడ్, గుడ్డులో ఎక్కువ లభిస్తాయని, ప్రభుతాసుపత్రి వైద్యురాలు డా. వి.శ్రీవిద్య, తెలిపారు. శుక్రవారం వరల్డ్ ఎగ్ డే సందర్భంగా ఆమె గుడ్డు గురించి తెలుపుతూ, గుడ్డుతో పరిపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, కాలుష్యం వల్ల ఏర్పడే దీర్ఘకాలిక వ్యాధులకు గుడ్డులోని పచ్చసొనలో ప్రత్యేకంగా, కాపర్, జింక్, మాంగనీస్, సెలీనియంలు దోహదపడతాయన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గుడ్డులోని తెల్ల సొనలో హిస్టోడిన్, జింక్, కోలిన్, అయోడిన్, లినోలిక్ యాసిడ్లు ఉపయోగపడతాయన్నారు. ఊబకాయులకు పచ్చసొనలో శరీర సౌష్టవం కాపాడే విటమిన్ డి, కొవ్వును కరిగించే కోలిన్ అనే ధాతువు, సెలీనియం, బి12లు ఉపయోగపడతాయన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్థులకు గుడ్డులోని తెల్లసొన ద్వారా లభించే ప్రొటీన్ ప్రాంకిస్ ద్వారా గ్రంధిని నిర్మించి, జింక్ క్రోమిన్ ద్వారా ఇన్సులిన్ క్రియను కలుగజేసి ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. కంటిని రక్షించేందుకు గుడ్డులోని విటమిన్ ఎ ప్రధాన జీవపోషకంగా ఉపకరిస్తుందని, ఎముకల పటిష్టతకు గుడ్డులోని పచ్చసొనలో అధికంగా ఉండే కాల్షియం ఉపయోగపడుతుం దని, అనారోగ్య సమస్యలకు గురి కాకుండా గుడ్డు ఎంతో ఉపయోగపడడమే కాకుండా, ఆరోగ్యవంతులకు ఎన్నో రకాల పోషక విలువలు అందిస్తుందని, డా.శ్రీవిద్య తెలిపారు. గుడ్డులో 96శాతం క్యాలరీలు, విటమిన్ ఎ, డి, ఇ, కె. బి6, బి12, కాల్షియం, ఐరన్, జింక్, పోలైట్, ఫోలిక్ యాసిడ్, ఫాస్ఫరస్, పోటాషియం, క్లోరిన్, కాపర్, మెగ్నీషియం, సెలీనియంలతో పాటు అనేక రకాల విటమిన్‌లు లభిస్తాయని, కావున గుడ్డులోని పోషక విలువలు వెలకట్టలేనివని డా.శ్రీవిద్య పేర్కొన్నారు.

# గ్రామీణ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలనేదే ఎఎస్ఎ హాస్పటల్ లక్ష్యం

- డాక్టర్ ఆశిష్
- ఏ.ఎస్.ఏ హాస్పిటల్ ఆధ్వర్యంలో సాకుర్రు గున్నేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే దేశం ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ ఎం. శివ ఆశిష్ అన్నారు. దీనిలో భాగంగానే తమ వంతు సహాయంగా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఏ.ఎస్.ఏ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం సాకుర్రు గున్నేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచందర్రావు రాము ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి కూడా అధిక సంఖ్యలో రోగులు ఈ శిబిరంలో పాల్గొని, ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ ఎస్ఏఎస్ఏ హాస్పిటల్ ఛాతీ, ఊపిరితిత్తుల వైద్యనిపుణులతో పాటు డాక్టర్ సిహెచ్ సురేష్ బాబు ఎముకలు, కీళ్ళ వ్యాధి నిపుణులు డాక్టర్ గుండా బత్తుల అంజలి, జనరల్ షుగర్ వ్యాధి నిపుణులు, డాక్టర్ మత్తె అనూష ప్రసూతి స్త్రీ వైద్య నిపుణులు, డాక్టర్ నర్రా శ్రీనివాసులు శాస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ పసుపులేటి సౌమ్య మానసిక వైద్య నిపుణులు పాల్గొని రోగులను పరీక్షలు నిర్వహించారు. అనంతరం రక్తపోటు బీపీ డయాబెటిస్ షుగర్ థైరాయిడ్, కాళ్ళు మరియు చేతుల తిమ్మిరి, గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యలు, విష జ్వరాలు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా కిడ్నీ మరియు లివర్ సంబంధిత సమస్యలు, కీళ్ళ నొప్పులు, అలాగే స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ శిబిరంలో వ్యాధి నిర్ధారణ అనంతరం రోగులకు ఉచితంగా మందులు ఏఎస్ఎ హాస్పిటల్ సిబ్బంది అందించారు. అనంతరం సర్పంచ్ రాము మాట్లాడుతూ ఎస్ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది సేవలు ఎన్నటికీ మరువలేమని తమ ప్రాంతానికి వచ్చి వేలాది రూపాయలు విలువచేసే మందులను ఉచితంగా పంపిణీ చేసి ఎంతో విలువైన వైద్యాన్ని తమ ప్రాంత ప్రజలకు అందించిన వైద్యులను వారి సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో ఏ.ఎస్.ఏ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ రంకిరెడ్డి గణేష్, హాస్పిటల్ పి.ఆర్.ఓ. సుబ్రహ్మణ్యం, ధనలక్ష్మి, హాస్పిటల్ డి.ఎం.ఓ. డా. జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది రోగులు వైద్య సేవలను వినియోగించుకున్నారని సిబ్బంది తెలిపారు. అనంతరం ఆపరేషన్ స్కానింగ్లు తదితర మెరుగైన వైద్యసేవలు అందించేందుకు పలు సలహాలను సూచనలు వైద్య సిబ్బంది చేశారు. సమాజంలో ఆరోగ్య స్పృహను పెంపొందించడం మరియు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఔదార్యం చాటుకున్న ఎస్సై మౌనిక

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని నిరుపేద కుటుంబం పరిస్థితి చూసి ఎస్సై వి.మౌనిక వారి పట్ల ఉదారతను చాటుకుంటూ ఔదార్యం చూపించి వారి కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులు అందజేసి వారి ఆకలి తీర్చే ప్రయత్నం చేశారు. పెద్దాపురం పట్టణంలో కుమ్మరి వీధికి చెందిన ఒక కుటుంబం పేదరికంతో ఉండగా, విషయం తెలుసుకున్న ఎస్సై మౌనిక వారి కుటుంబాన్ని సందర్శించి వారికి అవసరమైన కిరాణా సరుకులను ఆమె అందజేస్తూ మాట్లాడుతూ, వారు నివసిస్తున్న పూరిపాకను పరిశీలించి, ఏదైనా అవసరముంటే తనను సంప్రదించాలని ఆ కుటుంబానికి ఎస్సై భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్టేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమే



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మానసిక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన పెంచడానికి, సంరక్షణ, మద్దతును మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన ప్రపంచ మానసిక దినోత్సవాన్ని జరుపుకుంటామని అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ పండా సతీష్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025ను అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శుక్రవారం నిర్వహించారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ప్రారంభించిందని, అప్పటినుండి ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), అనేక న్యాయవాద సమూహాల మద్దతితో ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా ఎదిగిందని మెడికల్ ఆఫీసర్ సతీష్ అన్నారు. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం అంతే ముఖ్యమని ఈరోజు గుర్తు చేస్తుందని డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడారు. అందరికీ అందుబాటులో ఉండే చికిత్స, సామాజిక చేరిక హక్కును ప్రోత్సహిస్తూనే నిరాశ, ఆందోళన, ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు వంటి సవాల్ ను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు అన్నారు. ప్రతి మనిషి జీవితంలో అనేక ఒత్తిడిని తగ్గించడానికి అనేక ధ్యానాలు యోగ, మనసు ప్రశాంతంగా ఉంచడానికి అనేక కౌన్సిలింగ్ సెంటర్స్ సహాయపడతాయని, అదే విధంగా చురుగ్గా ఉండటం, శరీరాన్ని అదుపులో ఉంచే పుస్తకం లను చదవడం, టైమ్కి నిద్రపోవడం, అదేవిధంగా మంచి ఆహారం తీసుకోవడం, ముఖ్యంగా పండ్లు, కూరగాయలు ఫైబర్ ఉండే ఆహారంను తీసుకోవాలన్నారు. అదేవిధంగా మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని, కుటుంబంతో కలవాలని, అలాగే స్నేహితులు లేదా సహ ఉద్యోగులతో సరిగా మాట్లాడడం, కష్టాల్లో ఉన్నప్పుడు వారి బాధలు పంచుకోవడం చేయాలని చెప్పారు.

అదేవిధంగా సకాలంలో ఈ విధంగా ఉన్నప్పుడే కౌన్సిలింగ్ అనేది తోడ్పడుతుందని మానసిక తత్వవేత్త లేదా మానసిక వైద్యుడిని సంప్రదించాలని కౌన్సిలర్ వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్య ంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్ కుమార్కి డాక్టరేట్

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని స్థానిక ఆదిత్య యూనివర్సిటీలో, స్కూల్ ఆఫ్ బిజినెస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలు అందిస్తున్న అనిల్కుమార్ అక్కల ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం వారు డాక్టరేట్ ను ప్రదానం చేసారని ప్రో వైస్ ఛాన్సలర్ డా. రవి తంగజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా విశ్వ విద్యాలయంలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ జాలాది రవి పర్యవేక్షణలో అనిల్ కుమార్ సమర్పించిన గ్రంధానికి " ఇంపాక్ట్ ఆఫ్ ఈ – లెర్నింగ్ ప్లాట్ ఫార్మ్స్ ఆన్ స్టూడెంట్ పెర్ఫార్మన్స్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ఇన్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని అందుకున్నారని తెలిపారు. డా. అనిల్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆదిత్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి , డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమాశ్రీ, డా. ఏ. రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ బిజినెస్ అసోసియేట్ డీన్ డా. బి. సౌజన్య మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది డా. నిషా కుమారికి అభినందనలు తెలిపారు.

## ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం మరియు స్టడీ స్కిల్స్ అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎమ్. శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ సదస్సుకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. జగన్నాథ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డా. జగన్నాథ రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవన నైపుణ్యాలు, లక్ష్య సాధనకు కావలసిన ఏకాగ్రత, మరియు మానవతా విలువలు వంటి అంశాలపై సోదాహరణ తో వివరిస్తూ, మార్గ నిర్దేశం చేశారు. ఎంతో విజ్ఞానదాయకంగా మొదలైన ఈ సదస్సు వారం రోజుల పాటు కొనసాగుతాయి అని ప్రిన్సిపాల్ ఎస్. టి. వి. ఎస్. కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఏ. వి. మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి మరింత మందికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు కృషి చేయాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు, దిశ(జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) చైర్ పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశం ఛైర్పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రటరీ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ట్రైని కలెక్టర్ మనీషా, వివిధ మండలాల ఎంపీపీలు, దిశ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవేక్షణకు దిశ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలైన బ్యాంకింగ్‌కి సంబంధించి పీఎంఈజీపీ, పీఎంఎంవై, ముద్రా వంటి పథకాలు, వైద్యారోగ్యం శాఖ కింద జాతీయ ఆరోగ్య పథకం, జనని సురక్ష యోజన, ప్రధానమంత్రి మాతృ వందన, సార్వత్రిక ఆరోగ్య పరీక్షలు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, రక్తహీనత నిర్మూలన, జాతీయ పట్టణ ఆరోగ్య పథకం, శిశు సంరక్షణ కేంద్రాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి ద్వారా దీన దయాల్ ఉపాధ్యాయ- గ్రామీణ కౌశల్ యోజన, పింఛన్లు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర బాలల పరిరక్షణ పథకం, మిషన్ శక్తి, బేటీ బచావో బేటీ పడావో, పశుసంవర్ధక శాఖ ద్వారా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, రాష్ట్రీయ గోకుల్ మిషన్, పాఠశాల విద్యాశాఖ కింద అటల్ టింకరింగ్ ల్యాబ్స్, వ్యవసాయం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కింద అమలవుతున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పీఎం కిసాన్ కార్డులు, భూసార పరీక్ష కేంద్రాలు, పరిశ్రమలు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పీఎం విశ్వకర్మ యోజన, స్కిల్ డెవలప్మెంట్ కింద జిల్లాలో చేపట్టిన వివిధ శిక్షణలపై, కాకినాడ స్మార్ట్ సిటీ పనులు, పీఎం సూర్య ఘర్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు కనుగుణంగా ప్రస్తుత ప్రగతిని ఈ సందర్భంగా సమావేశంలో సమీక్షించారు. దిశ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు, క్షేత్రస్థాయిలో సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలు భవిష్యత్తులో చేపట్టబోయే అంశాలపైన ఫలవంతమైన చర్చ జరిగిందన్నారు. సభ్యులు అడిగిన అంశాలపై అధికారులు సక్రమమైన రీతిలో వివరణలు ఇచ్చారని ఆయన వివరించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు, లబ్ధిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను ప్రజాప్రతినిధులకు కూడా తెలియపరచాలన్నారు. మన జిల్లాలో వివిధ పరిశ్రమల్లో ఏ విధమైనటువంటి స్కిల్ ఉన్న ఉద్యోగులు అవసరమో తెలుసుకొని ఆ స్కిల్ ట్రైనింగ్ ను ప్రోత్సహించాలని , అందుకు అవసరమైన ఎక్విప్మెంట్ , నిధులు తదితర వాటిని మంజూరు చేయించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో ఉంచేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రధాన అంశాలపై రానున్న పార్లమెంటు సమావేశంలో ఆయా శాఖల కేంద్ర మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ వీరభద్ర రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర పథకాలే కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు కూడా వినియోగించు కోవాలని, ఎక్కువ యువతకు స్కిల్స్ డెవలప్మెంట్‌లో శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు, వివిధ మండలాలు ఎంపీపీలు, గ్రామ సర్పంచులు తన మండలాల్లోని, గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్.లక్ష్మణరావు, ఏవో ఎం.బుజ్జిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో మానసిక ఆరోగ్య అవగాహన



కాకినాడ, మేజర్ న్యూస్ : మానసిక ఆరోగ్యంతో శారీరక ఆరోగ్యం చేకూరుతుందని మానసిక వైద్యులు డా. వరప్రసాద్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే మానసిక సమస్యలు ఎలా అధిగమించాలనే ఉద్దేశ్యంతో 2025 సంవత్సరపు ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మానసిక వైద్య నిపుణులు డా. వరప్రసాద్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు అక్టోబర్ 4 నుంచి 10 వరకూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డా. వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ తమ మానసిక ఆరోగ్య పరిస్థితి గురించి ఒక ప్రాథమిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందనీ, అత్యవసర పరిస్థితుల్లో తాము ఎలా నిలదొక్కుకోగలం అనేది ముందు నుంచీ ఒక అవగాహన లేకపోతే ఆత్మహత్యలకు దారి తీయవచ్చుననీ తెలియచేశారు.అలాగే మానసిక అనారోగ్య లక్షణాలు గమనించిన వెంటనే తమ విభాగపు వైద్యుల వద్దకు ఆలస్యం చేయకుండా వచ్చి అవసరమయిన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆయన శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు ప్రజల నుంచి వచ్చిన మొత్తం 52 పిర్యాదులు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వినతుల పరిష్కారంలో భాగంగా రావులపాలెం గ్రామానికి చెందిన వానపల్లి ప్రసాద్ అనే వ్యక్తి ఉద్యోగ నిమిత్తం ఇజ్రాయిల్ వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి మృతి చెందిన విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఇప్పటికే ఈ అంశాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మరియు ఎన్నార్టీ అధికారులతో చర్చించానని, మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందిస్తామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



కాకినాడ, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురు బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.13,52,134లు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుని శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ యనమల దివ్య, మాజీ శాసనసభ్యులు రాజా అశోక్‌బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హేమతీర్థనికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎన్.హేమ తీర్థని సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఎన్.హేమతీర్థని ఫార్మసీ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. ఎన్. హేమతీర్థని సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'స్టడీస్ ఆన్ ది ఇవాల్యుయేషన్ ఆఫ్ ది ఎఫెక్ట్ ఆఫ్ పైపరిన్ అండ్ క్వెర్సెటిన్ (పీ-గ్లైకోప్రోటీన్ ఇన్హిబిటర్) ఆన్ ది బయోఅ వైలబిలిటీ అండ్ బీబీబీ పెనెట్రబిలిటీ ఆఫ్ సెలెక్టెడ్ సిఎన్ఎస్ డ్రగ్స్' ను గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.ఎ.ప్రమీళారాణి మరియు విజయవాడలోని కె.వి.ఎస్.ఆర్. సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మకాలజీ విభాగం ప్రొఫెసర్ డా.శివారెడ్డి చల్లా ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## సోలార్ విద్యుత్‌తో ప్రజలకు ప్రయోజనం

- పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సోలార్ విద్యుత్ ద్వారా వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, పియం సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక చింతపల్లి సూరన్న నగర్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద పొనగల దానియేలు గృహానికి ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో వాట్ అయితే రూ.30 వేలు, రెండు కిలోవాట్ల విద్యుత్‌కు రూ.50 వేలు మూడో కిలోవాట్ల విద్యుత్తుకు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రూ.20 వేలు, ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలను అందిస్తుందని, ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడంతో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. ఒక యూనిట్‌కు రూ.2.90 పైసలు వినియోగదారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయంలో సైతం సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు రామచంద్రపురంలోని పలు వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు డ్రైన్లు నిర్మాణం కోసం పలు వార్డుల్లో పర్యటించి ఒక నివేదిక తయారుచేసి అందిస్తామన్నారు. ఈ నివేదిక ద్వారా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవలా నానాజీ, కంచుమర్తి బాబురావు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.